వైఎస్ జగన్‌ను ఆశీర్వదించండి

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పీవీ సిద్దారెడ్డి



పుట్టపర్తి అర్బన్: పింఛన్ అందుతోందా అవ్వా అంటూ ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



నల్లచెరువు: లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

పుట్టపర్తి అర్బన్: సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకటగారిపల్లి గ్రామంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఒక్కో కుటుంబానికి రూ.లక్ష నుంచి అత్యధికంగా రూ.4 లక్షల వరకూ లబ్ధి చేకూరినట్లు ప్రజలు ఎమ్మెల్యేకు వివరించారు. ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద మొత్తంలో తమకు సంక్షేమ పథకాలు అందజేయలేదని వివరించారు. కులం మతమే గాక పార్టీలు కూడా చూడకుండా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని.. వచ్చే ఎన్నికల్లో సైతం మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలన్నారు. ఇళ్లు లేనివారు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్లాట్లలో వెళ్తున్న సత్యసాయి పైప్‌లైను సమస్యను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఎస్సీల శ్మశాన వాటికకు రెండు ఎకరాల స్థలాన్ని సేకరించి అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. కొంత మంది అధికారులపై ఫిర్యాదు చేయడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఇలా జరగడానికి వీలులేదని మరోసారి రిపీట్ అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ, వైస్ ఎంపీపీలు హనుమంతరెడ్డి, రంగన్న, మండల కన్వీనర్ నరసారెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపాల్ నాయక్, అగ్రిబోర్డు మండల చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, మాజీ కన్వీనర్ గంగాద్రి, నాయకులు మారుతిరెడ్డి, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, గోవిందప్ప, హనుమంతరెడ్డి, సాయిగీత, కవిత, కన్యాకుమారి, శేషాద్రిరెడ్డి, తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి, ఏపీడీ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వాలి..

నల్లచెరువు: బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతివ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండలంలోని ఉబిచర్ల సచివాలయం పరిధిలోని నడింపల్లి, సుబ్బరాయునిపల్లి, నల్లజోడువారిపల్లి గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి గడపకూ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో వివరించి, బుక్‌లెట్‌లను అందజేశారు. ఉబిచర్ల గ్రామంలో సిమెంట్ రోడ్డు వేయాలని ఎమ్మెల్యేను గ్రామస్తులు కోరారు. వెంటనే ఇంజినీరింగ్ అసిస్టెంట్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే.. రోడ్డుకు సంబంధించిన ఎస్టిమేట్ సిద్ధం చేయాలన్నారు. అలాగే పలువురు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని విన్నవించారు. అర్హత కలిగిన వారికి పట్టాలిచ్చే విధంగా చూడాలని తహసీల్దార్‌కు సూచించారు. ఎలక్ట్రికల్ పోల్స్ వేయించాలని కోరగా.. రైతులకు అవసరమైన చోట కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఏఈని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మన జగనన్న ప్రభుత్వం రాగానే రూ.1.87 కోట్ల వ్యయంతో నడింపల్లి, సుబ్బరాయునిపల్లి, నల్లజోడువారిపల్లి గ్రామాలను కలుపుతూ తారు రోడ్డు పూర్తి చేశామన్నారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల అనుమతిలో డోర్లకు స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జోనల్ ఇన్‌చార్జ్ కె.రమణారెడ్డి, ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, సర్పంచ్ బికారి సాబ్,ఎంపీటీసీ నరసింహారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణ,టెంపుల్ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి,మాజీ చైర్మెన్ ఆనంద్‌రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, మాజీ సర్పంచ్ రవికుమార్ రెడ్డి, నాయకులు డాక్టర్ శంకర్, రఘునాథ్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, సమీవుల్లా, నాగబయ్యా రెడ్డి, సుబ్బారెడ్డి, రత్నశేఖర్‌రెడ్డి, డివి.రంగారెడ్డి, బి.రమణారెడ్డి, శీనివాస్‌రెడ్డి, సానే హరినాథ్‌రెడ్డి, నజీర్, నాసు నరసంహులు పాల్గొన్నారు.

నేడు 'వైఎస్సార్ ఆసరా' సంబరాలు

ధర్మవరం రూరల్: స్థానిక మార్కెట్ యార్డ్‌లో శుక్రవారం 3వ విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మమతాదేవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ధర్మవరం మండలంలోని మహిళా సంఘాలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా మెగా చెక్కు అందజేయడం జరుగుతుందన్నారు.

నిందితుడి అరెస్ట్

కదిరి టౌన్: గత నెల 28వ తేదీన పట్టణంలోని యర్రగుంటపల్లికి చెందిన నాగప్ప నాయుడు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా.. అతడి సోదరుడు కుమారుడు శ్రీనివాసుల నాయుడు నిప్పు పెట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో నాగప్ప నాయుడు తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం బెంగళూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గత నెల 29వ తేది మృతి చెందాడు. గురువారం కదిరి పట్టణ సీఐ మధు ఆధ్వర్యంలో పోలీసులు నిందితుడు శ్రీనివాసులనాయుడుని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

పథకాలు అందించడంలో నిర్లక్ష్యం వద్దు

ధర్మవరం రూరల్: సంక్షేమ పథకాలు లబ్ధిదారులందరికీ అందేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ మమతాదేవి సచివాలయ ఉద్యోగులకు సూచించారు. గురువారం గొట్లూరు సచివాలయంలో సిబ్బంది, వలంటీర్లకు పథకాల అమలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా నరసమ్మ పాల్గొన్నారు.

క్లుప్తంగా

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: నూతన కలెక్టర్ అరుణ్‌బాబును ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, మెప్మా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, పార్టీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రుషికేశవరెడ్డి, వైస్ చైర్మన్ తిప్పన్న, కౌన్సిలర్లు చెరువు భాస్కర్‌రెడ్డి, నాయకులు గంగాద్రి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన చౌడేశ్వరి ఉత్సవాలు

అమడగూరు: మండలంలో గత ఎనిమిది రోజులుగా నిర్వహిస్తున్న చౌడేశ్వరీ దేవి ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు అమ్మవారు హంస వాహనంలో భక్తులకు దర్శనమిచ్చారు. హంస వాహన ఉత్సవాన్ని గాజులపల్లికి చెందిన కుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారిని ఆలయం నుంచి పురవీధుల్లో ఊరేగిస్తూ గ్రామ నడిబొడ్డులో ఉన్న ఉట్టి వద్ద కొలువుదీర్చారు. అక్కడ పూజలు చేసిన భక్తులకు ప్రసాదం అందజేశారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

పరామర్శ

కొత్తచెరువు: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొత్తచెరువుకు చెందిన వాల్మీకి శంకర్‌ను గురువారం వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, ఆయన కుమారుడు చక్రధర్‌రెడ్డి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో బేల్దారి ఎల్లప్ప, హోటల్ శివ, డీలర్‌మారుతి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

మసీదు మరమ్మతులకు విరాళం



మసీదు ముతవల్లీ నిజాంకు రూ.లక్ష విరాళం అందజేస్తున్న బత్తల హరిప్రసాద్

కదిరి అర్బన్: పట్టణంలోని రాయచోటి రోడ్డులో ఉన్న మక్కా మసీదు మరమ్మతులకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్ గురువారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. అనంతరం మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మహ్మద్ ప్రవక్త మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు కేఎస్ బాహుద్దీన్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు లింగాల లోకేశ్వరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బత్తల ఆదినారాయణ, మసీదు ముతవలీ నిజాం, ఏసు, రహీం, ఖలీల్ పాల్గొన్నారు.

నేడు అంబేడ్కర్ జయంతి

కదిరి టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మెన్లు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రావాలని కోరారు.

సకాలంలో ఇళ్లు నిర్మించుకోండి



కేఎన్ పాళ్యంలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న హౌసింగ్ డీఈ శంకర్‌లాల్

కనగానపల్లి: ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసుకోవాలని హౌసింగ్ డీఈ శంకర్‌లాల్ లబ్ధిదారులకు సూచించారు.గురువారం మండలంలోని కేఎన్ పాళ్యం, శివపురం, మద్దెలచెరువు గ్రామాల్లో హౌసింగ్ అధికారులు పర్యటించి ఇళ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. హౌసింగ్ డీఈ లబ్ధిదారులతో మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద ప్రభుత్వం ఇళ్లు లేని ప్రతి పేదవాడికీ ఇళ్లు మంజూరు చేస్తోందన్నారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షల మంజూరు చేస్తున్నామన్నామన్నారు. వీటితో జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించుకొనేవారికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహకారంతో పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చిరంజీవి, వర్క్ఇన్‌స్పెక్టర్ షకీలా, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



భోజనం వడ్డిస్తున్న కోటి బాబు, కోటి సుధ

కదిరి అర్బన్: పట్టణంలోని మక్కా ఆలంఖాన్ మసీదులో గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్, జిల్లా అధికార ప్రతినిధి ఫయాజ్, నాయకులు పరికి సాధిక్, ప్రణీత్‌రెడ్డి, కౌన్సిలర్‌లు జిలాన్, షబ్బీర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

బత్తలపల్లి: సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమైక్యంగా ఉండి అభివృద్ధి సాధించాలని ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు అన్నారు. గురువారం రాత్రి పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బత్తలపల్లిలో ముస్లింలకు ఇఫ్తారు విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ముస్లింలకు సముచిత ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ముస్లింలకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటామన్నారు. అనంతరం ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధను ముస్లింలు సన్మానించారు. కార్యక్రమంలో ముతవల్లి కరీంసాబ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు బాబాజాన్, టైలర్ బాబా, జిలానీ, మక్బుల్, నడిమింటి షేక్షా, అలీమౌళా, మౌళా, ఖాశీంవలి, తంతుల రఫీ, సెట్టూరు ముస్తఫా, రహంతుల్లా, కొత్తకోట ముస్తఫా, చాంద్‌బాషా, జిక్రియా, బాబావలి, ఇస్మాయిల్, ముజుబూరు, బోమ్మన్‌సాబ్, ఉస్మాన్, లడ్డు ఉస్మాన్, కొత్తకోట సిద్దిక్, గద్వాల్ ఖాజా, షాషు, జాఫర్, ఈడిగ కృష్ణ పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

తాడిమర్రి: భూసార పరీక్షలు చేయించుకుంటే అధిక దిగుబడులు సాధ్యమని తాడిమర్రి వ్యవసాయ అధికారిణి రమాదేవి పేర్కొన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో గురువారం ఆమె మండల రైతు భరోసా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. భూసార పరీక్షలతో ఉపయోగాలు, ఆవశ్యకతపై వివరించారు. కార్యక్రమంలో వీఏఏ విజయ్, వీహెచ్‌ఏలు గౌతమి, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

అమడగూరు: భూసార పరీక్షలను చేయించుకోవడం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోవచ్చని వ్యవసాయాధికారి జ్యోత్స్న పేర్కొన్నారు. గురువారం భూసార పరీక్షల నమూనాలపై రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

నల్లమాడ: స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో వ్యవసాయాధికారి సుమతి ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు మట్టి నమూనాల సేకరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మండలంలో ఓ రైతు భరోసా కేంద్రంలో మట్టి నమూనా పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఇంటింటా 'జగనన్నే మా భవిష్యత్'



అమడగూరు: పథకాలను వివరిస్తున్న పార్టీ సీఈసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి



ఎన్‌పీకుంట: అభిప్రాయాలు సేకరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నల్లమాడ: 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. గురువారం 7వ రోజు నల్లమాడ, చిల్లగోర్లపల్లి, సానేవారిపల్లి, వంకరకుంట తదితర గ్రామాల్లో గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, పార్టీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, మాజీ కన్వీనర్ పొరకల రామాంజనేయులు, సచివాలయ మండల కన్వీనర్ ఏ.గంగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ షంషీర్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, గోవిందరెడ్డి, మహమ్మద్ రఫీ, షబ్బీర్, లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, ప్రకాష్ గౌడ్, గణేష్ ఖన్నా, మండల వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని గొట్లూరులో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలు సేకరించారు. ప్రజల అనుమతితో గోడలకు స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: మండలంలోని పి కొత్తపల్లి, మరికొమ్మదిన్నె, టీఎన్‌పల్లి పంచాయితీలలో గురువారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, నాయకులు తిరుమలనాయుడు, వెంకటరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, సామిరెడ్డి, మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండల కేంద్రంలోని పాతవూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జోరుగా సాగింది. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, సర్పంచు అక్కిం కాశమ్మ, కో-ఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, జిక్రీయా, షేక్షావలి పాల్గొన్నారు.

తనకల్లు: కోటపల్లి, కొక్కంటి, తనకల్లు 1, 2, 3, ఈతోడు సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో గురువారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని గ్రామసారథులు, వలంటీర్లు నిర్వహించారు. ప్రశ్నలను అడిగి ప్రజల అభిప్రాయాలను సేకరించారు.

అమడగూరు: పూలకుంటపల్లిలో జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సీఈసీ మెంబర్ సోమశేఖర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండల కేంద్రంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, మటన్ శంకర్, షాన్‌షేట్, ఎంపీటీసీ రఫీ, గిరి, కేశవ, అశోక్, బాబా పాల్గొన్నారు.

కనగానపల్లి: మండలంలోని తగరకుంట, పీకే, కేకే తాండాల్లో గ్రామాల్లో నువ్వే మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి నిర్వహించారు. కార్యక్రమంలో అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటరాముడు, ఎంపీటీసీ క్రిష్టారెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రభంజన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మాధవరెడ్డి, బీఎస్ నారాయణస్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'వైఎస్సార్ ఆసరా'తో ఆర్థిక స్వావలంబన



మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సమావేశానికి హాజరైన డ్వాక్రా మహిళలు

ధర్మవరం: ఎన్నికలకు ముందు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని డ్వాక్రా సంఘాల సభ్యులకు వైఎస్సార్ ఆసరా మూడో విడత మెగా చెక్కు అందజేశారు. తొలుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్, మహానేత డాక్టర్ వైఎస్సార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణంలో మొత్తం 1,136 డ్వాక్రా సంఘాలకు సంభందించి 10,663 మంది అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత కింద రూ.8.94 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. గత టీడీపీ పాలనలో పట్టణంలో 1,509 డ్వాక్రా సంఘాలు ఉండగా వాటిలో 407కు పైగా బోగస్ సంఘాలను సృష్టించి రూ.5 కోట్లకు పైగా ప్రజల సొమ్మును కాజేయడం జరిగిందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక బోగస్ సంఘాలను రద్దు చేసి ప్రజల సొమ్మును కాజేసిన వారిని జైలుకు పంపడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఎక్కడా కూడా చిన్నపాటి అవినీతికి తావు లేకుండా వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.2.30 లక్షల కోట్లు నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అంతేకాక ధర్మవరం పట్టణంలో 25 వేలకు పైగా ఇళ్ల పట్టాలను మంజూరు చేసినట్లు తెలిపారు.

చంద్రబాబును నమ్మొద్దు..

జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలనను జీర్ణించుకోలేక బూటకపు హామీలు, మోసాలతో చంద్రబాబు కుట్రలు పన్నుతారని ప్రజలందరూ తస్మాత్ జాగ్రత్త అంటూ కేతిరెడ్డి తెలిపారు. ఎల్లో మీడియాలో తప్పుడు ఆరోపణలతో ప్రభుత్వంపై బురదజల్లి లబ్ధి పొందడమే లక్ష్యంగా చంద్రబాబు అండ్ కో పని చేస్తున్నారన్నారు. ఇటీవల పాదయాత్రకు వచ్చిన లోకేష్ ప్రజలకు ఏం మంచి చేస్తాడో చెప్పేది పోయి ఎక్కువ కేసులు ఉండేవారే తన వద్దకు రావాలని ప్రజలను, టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టడం విస్మయానికి గురిచేసిందన్నారు. ఇలాంటి వారికి ప్రజా కోర్టులో తగిన శిక్ష తప్పదన్నారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలు ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల, వైస్ చైర్మెన్లు ఎర్రగుంట భాగ్యలక్ష్మి, పెణుజూరు నాగరాజు, తహసీల్దార్ యుగేశ్వరి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని గుట్టకిందపల్లిలో ఉన్న కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కంప్యూటర్ శిక్షణ, కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు శిక్షణ, స్పోర్ట్స్ సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రబియా బేగం, చిట్టెమ్మ, షమీవుల్లా, గోపాల్‌నాయక్, కిరణ్ కుమార్, భువనేశ్వరి, స్వామి పుష్పావతి, గౌతమి, ఆనంద్, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలు చేయాలి

ఓడీ చెరువు: వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని డీఎల్‌పీఓ శివకుమారి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో గ్రామసభల నిర్వహణ, రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. నాన్‌ట్యాక్స్, బిల్డింగ్ ఫీజులకు సంబంధించిన పన్నులను పూర్తిగా వసూలు చేసి గ్రామాభివృద్ధికి వినియోగించాలన్నారు. అనంతరం ఓడీ చెరువులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రాజశేఖర్, కార్యదర్శులు విశ్వనాథరెడ్డి, ప్రకాష్, రామలింగారెడ్డి, శ్రీకాంత్, కళ్యాణి, లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

పుట్టపర్తి టౌన్: దేశంలో కార్పొరేట్ శక్తులకు ఊతం ఇస్తూ అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని వామ పక్షాల పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఈనెల 14 నుంచి 30 వరకూ జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల్లో చేపట్టనున్న పాదయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఎం సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సీపీఎం నాయకులు బ్యాళ్ల అంజి, పైపల్లి గంగాద్రి, గౌస్‌లాజమ్, గంగాద్రి, అంజనేయులు, బయన్న, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ఎన్‌పీకుంట: మండల పరిధిలోని బలిజపల్లి పంచాయతీలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ రాము, ఎంపీడీఓ ఆదినారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు



పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటకృష్ణారెడ్డి

తాడిమర్రి: రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు (పథకాలు) అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మోదుగులకుంట, బంగారంపేట గ్రామాల్లో గురువారం డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డితో కలసి గుడ్‌మార్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ సామాజిక భద్రత పింఛన్లు పారదర్శకంగా అందుతున్నాయా? లేదా అని ఆరా తీశారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయని లబ్ధిదారులు సంతోషం తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు పొరాళ్ల విజయభాస్కర్ రెడ్డి, జొల్లిరెడ్డి అశ్వర్థ, మారక శివారెడ్డి, మారక నరసింహారెడ్డి, సిద్దే రామకృష్ణారెడ్డి, సిద్దే మోహన్‌రెడ్డి, సిద్దే ఆదిరెడ్డి, మారక శివానందరెడ్డి, ఆర్వేటి కాటమయ్య, సిద్దే రవీంద్రారెడ్డి, సచవాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, మాధవరెడ్డి, సర్పంచ్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇక ప్రయాణం సాఫీ..



నాయనాకోటకు తారురోడ్డు వేస్తున్న దృశ్యం

ఓడీ చెరువు: మండలంలోని కొండకమర్ల నుంచి నాయనాకోట తండా వరకూ తారు రోడ్డు వేశారు. గత ప్రభుత్వంలో వేసిన బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై అధ్వాన్నంగా తయారైంది. ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తారు రోడ్డు వేయించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఆయా గ్రామాల ప్రజలు కోరారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే కొత్తగా తారు రోడ్డు వేయాలని అధికారులకు ఆదేశించారు. స్పందించిన అధికారులు కొండకమర్ల నుంచి నాయనాకోట తండా వరకూ తారురోడ్డు పనులు చేపట్టారు. పూర్తిగా ధ్వంసమైన రోడ్డు నేడు సుందరంగా తయారైంది. కొత్తగా రోడ్డు వేయించడంతో మారుతీ తాండా, ఎద్దులవాండ్లపల్లి, చెరువువాండ్లపల్లి, నాయనాకోట, నాయనాకోట తండా ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

భూగర్భ జలాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జిల్లా భూగర్భ జల అధికారి రాజశేఖరరెడ్డి

పుట్టపర్తి అర్బన్: భూగర్భ జలాల వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా భూగర్భ జల అధికారి రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు సహకారంతో భూగర్భ జల, జల గణన శాఖ ఆధ్వర్యంలో గురువారం సంస్కృతీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూగర్భ జలాల అతి వినియోగంతో ఎన్నో నష్టాలు కలుగుతున్నాయన్నారు. ఇష్టారాజ్యంగా బోర్లు తవ్వడం, వర్షపు నీటిని ఒడిసి పట్టకుండా సముద్రాల పాలు చేస్తుండడంతో వేసవిలో ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. ప్రతి నీటి బొట్టు విలువైందని తెలిపారు. జలాల ఆవశ్యకతపై అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్‌ఈ గోపాల్‌రెడ్డి, డ్వామా ఏపీడీ శివశంకర్, ఏఈ జమునాబాయి, ప్రిన్సిపాల్ సెంథిల్‌కుమార్ పాల్గొన్నారు.